# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 170 పేజీలు - 8 బుధవారం 14 మే 2025

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..

తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 13: కోల్‌కతాలోని 'ది నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైఅలర్ట్ ప్రకటించారు. కోల్‌కతా నుంచి ముంబైకి వెళ్తున్న ఇండిగో విమానంలో పెట్టినట్టు ఆ విమానం టేకాఫ్ కావడానికి కొన్ని నిమిషాల ముందు ఓ గుర్తు తెలియని వ్యక్తి విమానాశ్రయ అధికారులకు ఫోన్ చేసి చెప్పాడు. దాంతో అధికారులు వెంటనే అప్రమత్తమై హైఅలర్ట్ ప్రకటించారు. ఇండిగో విమానంలోని ప్రయాణికులు, లగేజీని కిందికు దింపేశారు.విమానాన్ని 'ఐసోలేషన్ బే' లోకి తీసుకెళ్లి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే ఆ విమానంలో అనుమానాస్పద వసువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చు కున్నారు. కాగా కోల్‌కతా విమానాశ్రయం నుంచి ఇండిగో విమానం మధ్యాహ్నం 1.30 గంటలకు బయల్దేరి సాయంత్రం 4.20 గంటలకు ముంబైకి చేరుకోవాల్సి ఉంది. మొత్తం 195 మంది చెక్‌ఇన్ అయిన తర్వాత బాంబు బెదిరింపు ఫోన్ కాల్ రావడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టారు.

- అది మన సంప్రదాయం..విధానం కూడా
- వీర సైనికులు అందరిరకీ సెల్యూట్ చేస్తున్నా
- ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్ నినాదం
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోడీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని

## ధర్మ సంస్థాపన కోసం



# ఆయుధం పట్టాల్సిందే...



తొలి అక్షరం/చండీఘడ్, మే 13: ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్‌బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరా క్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగ మమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయు సేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని..

వివరాలు 2లో

## మా సైనికులు 11మంది మృతి చెందారు: పాక్



తొలి అక్షరం/ఇస్లామాబాద్,మే 13: పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ జరిపిన దాడుల్లో 11 మంది సైనికులు మరణించారని పాకిస్థాన్ సైన్యం వెల్లడించింది. మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. వీరిలో సైనికులతో పాటు ఐదుగురు ఎయిర్ ఫోర్స్ సిబ్బంది ఉన్నట్లు పాకిస్థాన్ ఆర్మీ వివరించింది. గాయపడిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్మీ మంగళ వారం ఓ ప్రకటన విడుదల చేసింది. 40 మంది పౌరులు కూడా పలు చోట్ల జరిగిన

వివరాలు 2లో

## రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

- చివరి రోజు విధి నిర్వహణల అనంతరం సిజెఐ ఖన్నా వెల్లడి
- నేడు కొత్త సిజెఐగా గవాయ్ బాధ్యతలు





## కుటుంబ సమేతంగా సిఎంను కలిసిన సమాచార కమిషనర్లు

తొలి అక్షరం/హైదరాబాద్,మే13: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని సమాచార కమిషనర్లుగా నియమితులైన నలుగురు కలిశారు. వీరంతా కుటుంబ సమేతంగా కలిసి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, దేశాల భూపాల్, మొహిసినా పర్వీన్‌లు తమ కుటుంబాలతో సిఎంను కలవడం విశేషం. వారికి సిఎం అభినందనలు తెలిపారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

- రాజీవ్ యువ వికాసం స్కీమ్‌పై భట్టి స్పష్టం



తొలి అక్షరం/భద్రాద్రి కొతగూడెం,మే13: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ- ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి

వివరాలు 2లో

## నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

- కెసిఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా
- కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా
- పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు: హరీష్



## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

- గ్రూప్ ఫోటోలు దిగిన అందాల అతివలు
- లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు



తొలి అక్షరం/హైదరాబాద్,మే13: ప్రపంచ సుందరీమణులు మంగళవారం సాయంతరి హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు. ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్ నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపిం గ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్‌లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు- చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్

వివరాలు 2లో



## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు


- భారత వాతావరణశాఖ వెల్లడి

తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 13: నైరుతి రుతు పవనాలు ప్రవేశించినట్లు వతావరణశాఖ శుభవార్త తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికో బార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతు పవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు- దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు

వివరాలు 2లో

## ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

- అధికారుల తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,మే13: సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం ఆలస్యం అవుతుండడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. కుంటిసాకులతో నిర్మాణాలను ఆలస్యం చేయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లతో పని చేయించడం కూడా రాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రిసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు వికాస్ రాజ్, హరి చందన, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సనత్ నగర్ లో ఆస్పత్రిని జూన్ 2వ తేదీన ప్రారంభించాలని తెలంగాణ ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకున్నా.. పనులు ఎందుకు వేగంగా కొనసాగడం లేదని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఎప్పటి వరకు 5 సూపర్ స్పెషాలిటీ- ఆసుపత్రులు నిర్మాణం

వివరాలు 2లో

## మా సైనికులు 11మంది మృతి చెందారు: పాక్

(మొదటి పేజీ తరువాయి)

దాడుల్లో మృతి చెంది నట్లు పాక్ ప్రకటించింది. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదపు 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అలాగే ఆ ప్రాంతంలో ఉగ్రవాదులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసింది. భారత్‌లోని పాకిస్థాన్ సరిహద్దునున్న రాష్ట్రాలకు చెందిన జిల్లాలపై పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ దాడులను భారత్ తిప్పికొట్టింది. దాదాపు నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తల నడుమ శనివారం సాయంత్రం మే 10వ తేదీ ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించిన సంగతి తెలిసిందే.

## చార్మినార్ వద్ద సుందరీమణుల సందడి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## ఉగ్రవాది అరెస్ట్ వార్త అబద్ధం: సైబర్ సెక్యూరిటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,మే13:** శంషాబాద్ విమానాశ్రయంలో ఓ ఉగ్రవాది పట్టుబడినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సైబర్సెక్యూరిటీ ఖండించింది. ఇది ఫే÷- వార్త అని పేర్కొంది. ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకుంటున్న వీడియో చక్కర్లు కొడుతోంది. అయితే, దీనిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ వీడియో అని ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిర్ధరించారు. ఇటీవల శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్ సందర్భంగా తీసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. అధికారులు ధ్రువీకరించని నకిలీ వీడియోలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తప్పుడు వీడియోలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## ఆసుపత్రుల నిర్మాణంలో ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేస్తారో టెక్నికల్ గా అంచనా వేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక, ఆసుపత్రులకు సంబంధించిన నిర్మాణ పనులను ఆర్ అండ్ బీ, వైద్య పరికారాలను వైద్యారోగ్య శాఖ ఎస్టిమేట్ వేసుకోవాలని సూచించారు. ప్రతీవారం ఆసుపత్రుల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేయాలని మంత్రి కోమటిరెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

## అండమాన్‌ను తాకిన రుతు పవనాలు

(మొదటి పేజీ తరువాయి)

అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పు కొచ్చింది. మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్‌ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పుడే. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## గొంతులో మటన్ ముక్క ఇరుక్కుని మృతి

**తొలి అక్షరం/మహబూబాబాద్,మే13:** గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని అస్వస్థతకు గురై వృద్ధుడు మృతిచెందిన ఘటన మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండాకు చెందిన జాటోత్ లక్ష్మణ్(68) కొత్త తండాలో దుర్గా మాత పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చాడు. భోజనం చేసే క్రమంలో ఎముక ముక్క గొంతులో ఇరుక్కోవడంతో హుటాహుటిన ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న సమయంలో మృతిచెందాడు. లక్ష్మణ్ మృతితో డీసీ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే...

(మొదటి పేజీ తరువాయి)

ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది.ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, మున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు- ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని-కై-నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్-400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు.

# రిటైర్మెంట్ తర్వాత ఎలాంటి పదవులూ స్వీకరించను

- చివరి రోజు విధి నిర్వహణల అనంతరం సిజెఐ ఖన్నా వెల్లడి
- నేడు కొత్త సిజెఐగా గవాయ్ బాధ్యతలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ మే13:** పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. సిజెఐగా సంజీవ్ ఖన్నా పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యకలాపాలు ముగిసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖన్నా మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత ఎటువంటి అధికారిక పదవులను చేపట్టబోనని స్పష్టం చేశారు.న్యాయవ్యవస్థలో ఏదైనా చేయాలని అనుకొంటున్నట్లు చెప్పారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. కాగా హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు కనుగొనడంపై మీడియా ప్రతినిధులు అడిగిన ఒక ప్రశ్నకు సిన్హా సమాధానమిస్తూ. న్యాయవ్యవస్థ ఆలోచన నిర్ణయాత్మకం, న్యాయనిర్ణేతగా ఉండాలని అన్నారు. 'మేము ప్లస్, మైనస్‌లు అన్నీ పరిశీలిస్తాం.ఆ తర్వాత హేతుబద్ధంగా అన్ని అంశాలను ఆలోచిస్తాం. అవన్నీ సరయిన నిర్ణయం తీసుకోవడానికి తోడ్పడతాయి' అని అన్నారు.భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా 2024 ఏప్రిల్ 11న బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి హెచ్ఆర్ ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయినఖన్నా తదుపరి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2019 జనవరి 19న సుప్రీంకోర్టు జడ్జిగా, నవంబర్ 11న సిజెఐగా బాధ్యతలు చేపట్టారు.**నేడు కొత్త సిజెఐగా గవాయ్ ప్రమాణం...** కాగా భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ బుధవారం (14న) బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నూతన సిజెఐతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాతి స్థానంలో ఉన్న గవాయ్ పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి ఖన్నా గతంలో సిఫార్సు చేయగా కేంద్రం ఆమోదం తెలిపింది. 6 నెలలకు పైగా సిజెఐ పదవిలో కొనసాగనున్న గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు.



# సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

(మొదటి పేజీ తరువాయి)

మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళ వారం భద్రాద్రి కొతగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు. గత పది సంవత్సరాలు తెలంగాణ యువత నిరాశ నిస్పృహల్లో బతికిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని పేర్కొన్నారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించామని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు- ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు.

# ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కండి


- వరంగల్నేతలకు కెటిఆర్ పిలుపు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే13:** తెలంగాణ రాష్ట్రాన్ని పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో నిర్వహించిన కీలక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. వాగు దాటే దాక ఓడ మల్లన్న.. వాగు దాటినంక బోడి మల్లన్న అన్నట్టు- రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఉందన్నారు. వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైంది.. కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఎదుదుర్కొం టుందని కేటీఆర్ తెలిపారు. అయితే, రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతుందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. మోసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలును ఎలా విస్మరించిందో ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో నెలకున్న సమస్యలను ప్రజలకు తెలిసేలా బీఆర్ఎస్ ముందుకు సాగుతుందని కేటీ-ఆర్ వెల్లడించారు.



# నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను

- కెసిఆర్ ఆదేశాలు తు.చ తప్పకుండా పాటిస్తా
- కెటిఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా అనుసరిస్తా
- పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు: హరీష్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే13:** భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటానని హరీశ్‌రావు స్పష్టం చేశారు.కార్యకర్తగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు- సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. కెసిఆర్ మా అధ్యక్షుడు.. ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తానని అన్నారు. ఈ మాట తాను ఇప్పటికే చాలా సార్లు చెప్పానని.. ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తానని చెప్పారు. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కెసిఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని హరీష్ రావు క్లారిటీ- ఇచ్చారు.

# ఎపి సైనిక్ స్కూల్లో తెలంగాణ పిల్లలకు అవకాశం ఇవ్వాలి: పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,మే13:** రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు- చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు- తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు- చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణంలోని చింతల్ బస్తికి చెందిన మొరిగాడి సత్తమ్మ మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం మంగళవారం రోజు ఆలేరు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు మొరిగాడి శ్రీశేలం, మల్లేష్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ కౌన్సిలర్ బేతి రాములు, మాజీ కో ఆప్షన్ సభ్యులు సీసా రాజేష్ గౌడ్, మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్, 4వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు సీసా సత్తయ్య గౌడ్,గణగాని ఆనంద్ గౌడ్, భిక్షమయ్య గౌడ్ యువసేన అధ్యక్షులు గోరెమియా, బిఆర్ఎస్ యువజన నాయకులు సంతోష్ , ఎండీ ఫయాజ్,చీట్టిమల్ల వెంకటేష్,గట్టు శ్రీనివాస్, మొరిగాడి వెంకటేష్ ,బొల్లారం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఘనంగా ఆపరేషన్ సింధు విజయోత్సవ ర్యాలీ

- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రామన్నపేట బండ మధుకర్ రెడ్డి




**తొలి అక్షరం/రామన్నపేట మే 13:** రామన్నపేట మండలంలో మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రహల్గాం లో జరిగినటువంటి ఉగ్రవాద చర్య ఏదైతే జరిగిందో భారత దేశ అస్తిత్వాన్ని కూల దోశే ప్రయత్నం ఏదైతే చేశారో దానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడి జరిపి విజయవంతంగా తిరిగి రావడం జరిగింది అలాగే దేశంలో ఎలాంటి ఉగ్రవాద చర్యలు జరిపిన వారిని నామరూపాలు లేకుండా చేసే బాధ్యత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్నారు అని చెప్పడం జరిగింది మరోసారి ఎలాంటి కవ్వింపు చర్యలు చేసిన పాకిస్తాన్ ప్రపంచ పటంలోనే ఉండదు అని చెప్పేసి వారికి గట్టి హెచ్చరికలు చేయడం జరిగింది. ఆపరేషన్ సింధూరం అనేది ఇంతటితో అయిపోలేదు ఇలాంటి పిరికిపంద చర్యలు ఏదైనా ఉగ్రవాదులు చేస్తే దాన్ని దీటుగా ఎదుర్కొని అంతం చేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య సీనియర్ నాయకులు కట్ట యాదయ్య వెంకటేష్ బట్టి రమేష్ బెల్లి లింగస్వామి కంభంపాటి శివరంజన్ రేపాక లింగస్వామి మల్లికార్జున గన్నేబోయిన మధు పెండ్యం శీను రమేష్ స్వామి మద్దెలపూరి ఐలయ్య గజ్జల రాము బద్దుల మల్లేష్ బండమీది సుధాకర్ చిల్ల నరేష్ జల లక్ష్మీనారాయణ రాపోలు స్వామి పుట్టబోతుల వెంకటేష్ రాపోలు నరేష్ బొడ్డు పెళ్లి సైదులు కంబాలపల్లి రాజశేఖర్ గోదాసు సునీల్ చారి ఏ నూతల సురేష్ మోరే రాజయ్య భాష కార్ల నరేందర్ రెడ్డి నోముల శీను దావునురి అజయ్ గురజాల నిరంజన్ రెడ్డి జాల చంద్రయ్య ఆకిటి వేణు శ్రీ మల్లేష్ కన్యబోయిన నరేష్ అతన అక్కెనపల్లి సైదులు పిండి సత్యనారాయణ బందెల సంజీవ పొలాస ఉపేంద్ర చారి మచ్చ గిరి సంతోష్ రాజు రాము తదితరులు పాల్గొన్నారు

# భారత ప్రభుత్వ నీతి ఇదే మన సనాతన ధర్మం!!



**తొలి అక్షరం/రామన్నపేట మే 13:** పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను మట్టి కరి పిస్తూ చల్లని కాశ్మీర్ మంచు కొండల నుండి రాజస్థాన్ థార్ ఎడారోల దాకా పాకిస్తాన్ ఉగ్రవాద దాడులను సమర్థంగా తిప్పి కొట్టిన భారత సేనలు ప్రపంచానికి భారత్ సత్త చాటి అదే సమయంలో భారత ప్రభుత్వం ప్రజలు శాంతికాముకులని దేశ రక్షణతో పాటు ప్రజల ప్రాణాలు కూడా కాపాడాల్సిన బాధ్యత ఉందని యుద్ధాన్ని ఆపివేయడం మన యొక్క నీతి దేశం పట్ల ఉన్న ప్రేమను చాటి చెప్పింది. యుద్ధం అంటే ఇరువైపుల నష్టాలని గుర్తించిన భారత్ వివిధ అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పై దశాబ్దాలు యుద్ధం చేసి కూడా కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోయింది. రష్యా ఉక్రెయిన్ పై సంవత్సరాలు యుద్ధంచేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోతోంది.భారత్ మాత్రం పాకిస్తాన్ మీద నిమిషాలు ట్రయల్ వార్ మాత్రం చూపించి పాకిస్తాన్ ని అష్టదిగ్బంధనం చేసి కంట్రోల్ లోకి తెచ్చింది కాళ్ల బేరానికి వచ్చేటట్లు చేసింది . ఇదే మన భారతదేశ యుద్ధానికి,సనాతన ధర్మం.యుద్ధ తంత్రం తెలిసిన ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ కుమార్ డోవెల్ – మరియు వారి టీం..కి త్రివిధ దళాల నుండి కదం తొక్కించిన వ్యోమిక సింగ్, మరియు సోఫియాఖురేషి, విక్రమ్ మిశ్రీ గారికి అభినందనలు . యుద్ధంలో ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ వెన్నును ముఖ్య నగరాలలో దాడులు చేసిన త్రివిధ దళాలకు అశేష భారతావని తరపున కృతజ్ఞత అభినందనలు .రాజు అంటే శత్రువులను చంపడమే కాదు తన దేశాన్ని ఎలా రక్షించుకోవాలి అన్న రాజనీతి తెలిసి ఉండాలి ప్రపంచానికి తన దేశం యొక్క శక్తి సామర్థ్యాలను చూపించి మెప్పించిన గొప్ప మానవతావాది మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. సంవత్సరాలు యుద్ధం చేసి తన దేశ ఆర్థిక వ్యవస్థను దిగజార్చకుండా తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో గెలుపును అందుకోగలిగే బుద్ధి కుశలత ఉండాలి. పైవన్నీ తెలిసి ఆమోదింపజేసే చేసి ప్రపంచానికి భారత్ సత్తా చాటిన , అపార రాజనీతిజ్ఞులు భారత ప్రధాన మంత్రివర్యులు మాన్యశ్రీ మన నరేంద్రమోడీ గారికి ప్రత్యేక అభినందనలు . యుద్ధం ఎందుకు ఆపారని ప్రతిపక్షాలు, మరికొంత కూ హనా మేధావులు అక్కడక్కడ అనుమానాలు వ్యక్తం చేస్తున్న యుద్ధమనేది సంభవిస్తే ఎవరు గెలిచారు అన్నదానికంటే ఎవరి ఏ దేశానికి తక్కువ నష్టం జరిగింది అనేదే ప్రధానంగా ఉంటుంది. ఇప్పటివరకు పాకిస్తాన్ సైన్యం గాని ఉగ్రవాదులు గాని కేవలం భారత దేశపు సరిహద్దుల్లో మాత్రమే దాడికి ఎక్కించారు మరియు ఎక్కడ నష్టం వాటిల్ల లేదు. ఇలాంటి సమస్య వచ్చినప్పుడు చర్చలు దౌత్య మాత్రమే ప్రధాన అజెండాగా ఉండాలి తప్ప యుద్ధానికి ప్రాధాన్యత ఇవ్వకూడదు. ఎందుకంటే అమాయకులైన సైన్యం భారత ప్రజలు చనిపోయినప్పుడు వారి బాధ ఆ కుటుంబాలకు యావత్ భారతదేశాన్ని బాధిస్తుంది. రణం కంటే శాంతి చర్చలే మన దేశానికి సుభిక్షం. అంతేకాకుండా భారత్ యొక్క దమ్ము ధైర్యం, యుద్ధానికి సరిపడే శక్తి సామర్థ్యాలు, ఆయుధాలు దాన్ని వినియోగించే విధానం ప్రపంచం మొత్తం ఈ కొద్ది రోజుల్లోనే తెలుసుకుంది మన యొక్క సత్తా ఏంది అనేది ప్రపంచ పౌరులకు అందరికీ అర్థమైంది. పాకిస్తాన్ డొల్లతనం కూడా బయటపడ్డది. కావున యుద్ధం నివారించడం పాలకుల యొక్క ప్రభుత్వం యొక్క మంచి నిర్ణయంగా చెప్పవచ్చును. భారతీయులు ఎవరితెరువు పోరని వారి దేశం జోలికి ఎవరొచ్చినా విడిచిపెట్టారని ఆపరేషన్ సింధూర్ సర్వగర్వంగా ప్రపంచానికి చాటి చెప్పింది అంతేకాకుండా కేవలం అమెరికా దేశం మధ్యవర్తిత్వం వహించింది పాకిస్తాన్ కు మాత్రమే భారతదేశాన్ని కాదు పాకిస్తాన్ నశిస్తే అమెరికాకు నష్టమని భావించిన ఆ దేశం అధ్యక్షుడు వారిని యుద్ధం వద్దనిభావించి ప్రపంచ పటంలో ఆ దేశం కనుమరుగు కాకుండా కాపాడుకున్నాడనేది యదార్థం. **– విశ్లేషణ: కూనూరు శ్రీనివాస్ గౌడ్.**

# భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి ప్రదాత ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శిస్తే ఖబడ్దార్ బీజేపీ నాయకుల్లారా

- తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటే గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఈ ప్రాంత అభీవృద్ధి ప్రదాత భువనగిరి పార్ల మెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని బీజేపీ నాయకులు అవగాహన లేమితో విమర్శిస్తే సహించేది లేదని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ బీజేపీ నాయకులను ఖబడ్దార్ అని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం రోజు నిర్వహించిన మీడియా సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంపైన విమర్శలు వస్తే స్పందించాల్సిన బాధ్యత ఒక ఎంపీగా తనపై ఉన్నదనే విషయాన్ని మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పరుష పదజాలంతో దూషించిన వ్యాఖ్యలపైన స్పందించడం జరిగిందనీ అట్టి విషయాన్ని ఈ రాష్ట్రంలో ఉన్న బీసీ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి బీసీ అంశాన్ని లేవనెత్తడం అనేది సరైన విధానం కాదని దానిలోనే మీ వక్రబుద్ధి అర్థమవుతున్నదనీ మాట్లాడేటప్పుడు ఏ స్థాయి వాళ్ల గురించి మాట్లాడుతున్నామో ఆలోచించుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలనీ ఎంపీ స్థాయి ఏంటో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు కానీ ముందు మీ స్థాయి ఏంటో మీరు తెలుసుకుని మసులు కోవాలని ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరనీ ఇటీవల మీ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలోని ఈ తెలంగాణ రాష్ట్రం నుంచి మొదటి వరుసలో భువనగిరి ఎంపీ నిలవడం అనేది మర్చిపోక 100% పార్లమెంట్ హాజరు శాతంతో భువనగిరి పార్ల మెంట్ తో పాటు రాష్ట్రంలోని ప్రతి ఒక్క సమస్యను పార్లమెంట్లో లేవనెత్తిన ఏకైక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అనే విషయాన్ని బిజెపి నాయకులు గమనించాలని ఈ రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యల గురించి ఒక్క రోజు కూడా పార్లమెంట్లో ప్రశ్నించని దద్దమ్మ ఎంపీలు మీ బిజెపి ఎంపీలు కాదా! అంతే కాకుండా ఈ రాష్ట్రానికి బడ్జెట్లో గుండు సున్నా చూపించిన ఘనత మీ బిజెపిదేనని మీకు దమ్ముంటే బడ్జెట్ కేటాయింపుల గురించి మీ మోదీని ప్రశ్నించండనీ దాదాపుగా 50 సంవత్సరాల నుండి ఈ జిల్లాని పట్టి పీడిస్తున్న మూసిని ప్రక్షాళన చేయడం కోసం ముందడుగు వేసింది ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అని గత పాలకులు ఎవరూ కూడా మూసిని పట్టించుకున్న పాపనా పోలేదనీ మరొకసారి ఎంపీ గురించి కానీ ఈ ప్రభుత్వం గురించి కాని ఇష్టం వచ్చినట్లు అవాకులు చవాకులు పేలితే తగిన బుద్ధి చెప్పాల్సి ఉంటుందనీ హెచ్చరించారు.

# సిపిఐలో పలువురి చేరికలు

- సిపిఐ మండల కార్యదర్శి రామన్నపేట కామ్రేడ్ ఊట్కూరు నరసింహా
- కూనమనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రజల వాణిని వినిపించే ప్రజా గొంతుకైనందున ఆకర్షితులై సిపిఐ పార్టీలో చేరిక..




**తొలి అక్షరం/రామన్నపేట మే 13:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన తెలుసూరి మల్లేశం, కూనూరు కబీర్ దాస్ నీ, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ చేతుల మీదుగా సిపిఐ పార్టీ కండువా కప్పిఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో నిత్యం ప్రజల పక్షాన ప్రజా గొంతుకై నినదిస్తున్న కూనమనేని సాంబశివరావు మాటలకు ఆకర్షితులై పార్టీలో పలువురు చేరుతున్నారని భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడాలని నిత్యం పేదల పక్షాన ఎర్రజెండా ప్రజా సమస్యలపై పోరాడుతుందని నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీచేస్తుందని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్,భగవంత, రచ్చ యాదగిరి, కళ్లెం యాదగిరి, ఊట్కూరి కృష్ణ, పర్సా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గరిక పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ








**తొలి అక్షరం/రామన్నపేట మే 13:** రామన్నపేట లోతుకుంట క్రీడా మైదానంలో గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో గరిక లక్ష్మమ్మ బచ్చయ్య వారి కుమారుడు గరిక యాదగిరి స్మారకార్థం గరిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది క్రీడలు శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని రామన్నపేట మండల యువకులు క్రీడల్లో భాగస్వామ్యం కావాలని గరిక సత్యనారాయణ మాట్లాడినారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ నాజర్,బొడ్డు సురేంద్రరావు, జమీరుద్దీన్, కోట సుధాకర్,వ్యాయామ ఉపాధ్యాయుడు పెద్ద బోయిన మణి,వనం చంద్రశేఖర్, కొమ్ము రామస్వామి,గోదాసు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బుర్రి రవీందర్, గొలుసుల ప్రసాద్,పల్లపు రవి,దండుగుల శివరంజన్,లవణం సాయి, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మీర్జా మజీద్ బేగ్ జింకల ప్రసాద్ ప్రవీణ్ ప్రకాష్ క్రికెట్ క్రీడాకారులు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేసినారు

# శ్రీ ఎరుకల నాంచారమ్మ కళ్యాణ మహోత్సవానికీ హాజరైన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో జరిగిన శ్రీఎరుకల నాంచారమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డ సత్యనారాయణ ,పాశం అశోక్ గౌడ్ , గణేష్ నాయక్ , నాయకులు గంటా సుధీర్ , ఓరుగంటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**తొలి అక్షరం/రామన్నపేట మే 13:** రామన్నపేట మండలం కేంద్రానికి చెందిన రాపోలు ఉపేందర్ అనారోగ్యంతో భాదపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.రామన్నపేట మండల కేంద్రానికి చెందిన బూరుగు లక్ష్మమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ మహోత్సవంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట మే 13:** రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మారమ్మ అమ్మవారిని దర్శించుకున్న.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా లక్ష్మీ నరసింహా స్వామి రథోత్సవం

**తొలి అక్షరం/ధర్మారం : మే 13:** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం వనపర్తి గ్రామంలో గత వారం రోజులుగా స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి చివరి రోజు మంగళవారం రథోత్సవం వైభవంగా సాగింది ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



## దడిగె ఎల్లయ్య చిత్ర పటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** మోటకొండూర్ మండలం మాటూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దడిగె ఎల్లయ్య చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్. ఈకార్యక్రమంలో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,బిఆర్ఎస్ నాయకులు మోరిగడి వెంకటేష్ , కృష్ణంరాజు , స్త్రైలబ్ రెడ్డి, స్వామి, హరీష్,లు పాల్గొన్నారు.

## సమాచార కమీషనర్‌గా నియామకమైన బోరెడ్డి అయోధ్య రెడ్డి

**- కుటుంబ సమేతంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన అయోధ్య రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన బోరెడ్డి అయోధ్య రెడ్డి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ గా నియమితులైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం రోజున కుటుంబ సమేతంగా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు.

## 5 లక్షల డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



**తొలి అక్షరం/ కాజీపేట్ మే 14:** కాజీపేట్ లోని సోమిడీలో 62వ డివిజన్లో 5 లక్షల జనరల్ ఫండ్ కింద డ్రైనేజ్ పనులకు 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ శంకుస్థాపన చేశారు.కాలనీలో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజీ పడేదే లేదని ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అభివృద్ధి చేస్తానని డివిజన్ అభివృద్ధి నా లక్ష్యం అని అన్నారు. మాచర్ల జయాకర్, మహిళా అధ్యక్షులు కుమ్మరి నీలక్క, సుధాకర్, రవికిరణ్, కుమ్మరి స్వామి, శ్రీనివాస్, విజయ్, బొంద్యాల డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి శాస్త్రీయ మెలుకువలను జోడిస్తే సాగు లాభంగా మారుతుంది

**- డివిజన్ వ్యవసాయ అధికారి విజయ చందర్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 13:** సాంప్రదాయ వ్యవసాయానికి శాస్త్రీయ మెలుకువలను జోడిస్తే వ్యవసాయం లాభంగా మారుతుందని మరిపెడ డివిజన్ వ్యవసాయ అధికారి విజయ్ చందర్ అన్నారు.రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం సిరోల్ మండలం కాంపల్లి రైతు వేదికలో జరగగా ముఖ్య అతిథులుగా విజయ చందర్, వ్యవసాయ శాస్త్రవేత్త రాంబాబు మాట్లాడుతూ బయో మందులను, అనవసర రసాయనాలను అధిక మోతాదులో వాడ కుండా రైతులు జాగ్రత్తలను తీసుకోవాలి, వ్యవసాయ వ్యర్థాలను కాల్చి వేయకూడదని, భూసార పరీక్షలు తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి ఛాయారాజ్, హార్టికల్చర్ మండల అధికారి శాంతిప్రియ, ఏ ఏ ఓ లు భరత్, రమేష్, సురేష్, కర్నాకర్, రైతులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మహోత్సవం

**● ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి రమేష్**







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోతెలంగాణా రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రామానికి ముఖ్య అదితిలుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్, జనరల్ సెక్రటరీ మేడి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎం ఆర్ రవీందర్, ప్రధాన కార్యదర్శి బొట్ల రాజేశ్వర్ హాజరై జెండా ఆవిష్కరించారు. ముందుగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిధి లుగా ఎస్ ఇ సుధీర్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ ఆశయా సాధన కోసం పనిచేయాలని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ప్రమోషన్లో రిజర్వేషన్ వ్యతిరేకిస్తూ కొన్ని సంఘాలు న్యాయ స్థానాలకు వెళ్లి తప్పుడు నివేదికలు సమర్పిస్తూ ప్రమోషన్ ఆపడం జరిగింది. కానీ మాకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన ప్రమోషన్లను ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సాధించి తీరుతామని అన్నారు.అలాగే మా సమస్యలు ఏమైనా ఉన్నా ఇటు ప్రభుత్వంతో యాజమాన్యాలతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఇ వెంకటేశ్వర్లు (భువనగిరి ) మల్లికార్జున్ (చౌటుప్పల్) సబ్ డివిజన్ ఎ డి లు బాలు నాయక్, మచ్చేందర్,శ్రీకాంత్,కంపెనీ అధ్యక్షులు ఆనంద్ బాబు, కార్యదర్శి బీచుపల్లి, 1104 జిల్లా అధ్యక్షులు యాదగిరి, 327 జిల్లా అధ్యక్షులు మహేష్,బీసీ ఉద్యోగుల సంఘము అధ్యక్షులు మురళి,భువనగిరి డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గయ్య, మహిళా ప్రతినిధి స్వరూప, వివిధ మండల ఏ ఇ లు, విద్యుత్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు దడిగె ఎల్లయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు

**● అర్పించిన మాజీ డీసీసీబీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గొంగిడి మహేందర్ రెడ్డి**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటకొండూర్ మండలం మాటూరు గ్రామంలోని బి.ఆర్.ఎస్ నాయకులు దడిగె సత్యనారాయణ తండ్రి దడిగె ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి.ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బిసు కృష్ణంరాజు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్ మరియు గునగంటి బాబురావు, మండల ప్రముఖ బి.ఆర్.ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీ కంఠ మహేశ్వర రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పారా లీగల్ వాలంటీర్స్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం మంగళవారం (తేదీ: 13-05-2025)నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో రామన్నపేట మండలంలోని మునిపంపుల శ్రీకంఠ మహేశ్వర రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పారా లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. అక్కడ తూకం(కాంట)తీరును పరిశీలించడం జరిగింది. రైతుల పంట కొనుగోలు రశీదులు, ట్రక్ షీట్ బుక్ లను పరిశీలించడం జరిగింది. అక్కడ మార్కెట్లో కాంటా తీరులో ప్రతి బస్తాకి 500 గ్రాముల(అర కిలో) రైతులు నష్టపోతున్న తీరును గమనించి, రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా మార్కెట్ ను నడపడానికి మొత్తం ఆరు(6) మంది ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఎక్కడ కూడా మిల్లర్లు వే బ్రిడ్జ్ మీద వేసిన క్వాంటా స్లీప్ లు ఇవ్వటం లేదని గుర్తించడం జరిగింది.



## కురుమ సంఘం సభ్యత్వం బుక్కులు ఆలేరులో అందించిన కురుమ సంఘం నేతలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సభ్యత్వ కార్యక్రమంలో సభ్యత్వం బుక్కులు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాలు కురుమ, ఆలేరు పట్టణ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం కురుమ, బండి శ్రీనివాస్ కురుమ, టంగుటూరు కురుమ సంఘం అధ్యక్షుడు పిక్క శ్రీనివాస్ కురుమ, మాజీ ఎంపీటీసీ బండి నాగయ్య కురుమ, మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు జన్ని బిక్షపతి కురుమ, ఆలేరు మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు బీజని కొమురయ్య కురుమ, బాహదురుపేట కురుమ సంఘం అధ్యక్షులు మంగ నరసింహులు కురుమ,కురుమ సంఘం నాయకులు కొన్నే మల్లేష్ కురుమ, సంఘం కోశాధికారి ఆలేరు పత్తి వెంకటేష్ కురుమ, ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి జట్ట సిద్దులు కురుమ, ఎగ్గిడి రవి కురుమ, బుడిగి సిద్ధులు కురుమ, తదితరులు పాల్గొని సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతము చేయవలసిందిగా ఆలేరు మండల కురుమ సంఘం సభ్యులను కోరడమైనది అని అన్నారు.

## కల్లుగీత వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన దూడల ఆంజనేయులు గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహకారం

**● అందచేస్తున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సేవలు ప్రశంసనీయం బోలగాని జయరాములు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లుగీత వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి చనిపోయిన దూడల ఆంజనేయులు గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(కానా)వారి సేవలు ప్రశంసనీయమని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు దూడల ఆంజనేయులుగౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు వృత్తిపని చేస్తూ తాటి చెట్టుపై నుండి జారి కింద పడి చనిపోయినాడు. మృతుని కుటుంబం నిరుపేద కుటుంబమని భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని వారి పోషణకు ఇబ్బంది అవుతుందని వారికి ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేయాలని కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ విజ్ఞప్తి మేరకు కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు వారి భార్య దూడల లావణ్యకు 20వేల రూపాయల విలువగల కుట్టుమిషన్ ను,మరియు 10 వేల రూపాయల విలువ గల బ్లౌజ్ , స్కర్ట్ వస్త్రాల మెటీరియల్ ను కల్లుగీత కార్మిక సంఘం ద్వారా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు , రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ లు, శారాజిపేట గౌడ సంఘం అధ్యక్షులు దూడల లక్ష్మణ్ గౌడ్, ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ బెంజరపు రవి గౌడ్, ఇతర నాయకులతో కలిసి అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా బోలగాని జయరాములు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు గీతా కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, ఆర్థిక సహాయ సహకారాలు చేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు. అలాగే గీతా కార్మికులు తమ వృత్తిని జాగ్రత్తతో, నేర్పుగా చేసి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని, అలాగే ప్రభుత్వం అందజేసే వృత్తి రక్షణ కిట్టులు గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులను అందజేయాలని డిమాండ్ చేశారు.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ , ఆలేరు మాజీ ఎంపీపీ బెంజరం రవి, సంఘం జిల్లా నాయకులు గుల్లపల్లి వెంకటేష్, శారాజిపేట కల్లుగీత సంఘం అధ్యక్షుడు దూడల లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దూడల వీరస్వామి, సంఘం మాజీ అధ్యక్షులు దూడల సిద్ధయ్య, దూడల బిక్షపతి,ప్రజా సంఘాల నాయకులు కేమెడీ ఉప్పలయ్య, సంఘం నాయకులు దూడల చంద్రమౌళి, దూడల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ బోర్డు పదవ తరగతి ఫలితాలలో జీనియస్ విద్యార్థుల ప్రభంజనం




Sushil Singh Kushwaha
District Level 1st Rank
479/500



B.Ashritha
Marks 456/500
District Level Second Rank

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే13:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భువనగిరికి చెందిన జీనియస్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలచి రాష్ట్ర స్థాయిలో కూడా రాణిస్తున్నామని అన్నారు. 69 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లాలో ఏకైక విద్యాసంస్థ జీనియస్ పాఠశాల అని అన్నారు.ఈ సందర్భంగా ఇట్టి ఫలితాలకు సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి, ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని అన్నారు.

# సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**● ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్**



**తొలి అక్షరం/కేసముద్రం 13:** జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలో గల సివిల్ సప్లై కార్మికుల ఎం ఎల్ ఎస్ పాయింట్ లోని సమస్యలు పరిష్కరించాలంటూ నేడు మహబూబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలోని సివిల్ సప్లై ఆఫీస్ వద్ద సివిల్ సప్లై జిల్లా అసిస్టెంట్ మేనేజర్ మనోజ్ కుమార్ గారికి సమస్యను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి వివరించారు ఈ సందర్భంగా బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ కేసముద్రంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కాంట్రాక్టర్ వారికి రావలసిన డబ్బులను తగ్గించే ప్రయత్నం చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నాడన్నారు అధికారులు జోక్యం చేసుకొని వెంటనే సమస్యను పరిష్కరించాలని అన్నారు జిల్లాలోని అన్ని ఎం ఎల్ ఎస్ పాయింట్ల వద్ద సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నారు సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పనిచేసే పాయింట్ల వద్ద అన్ని వసతులు కల్పించాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకొని కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ కు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య వంకాయలపాటి జక్కరయ్య చొప్పరి శేఖర్ మంద భాస్కర్ పెరుగు కుమార్, వెలుగు శ్రవణ్, రాజబోయిన శ్రీను బానోతు రాజు ధారావత్ బిచ్చు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతన్నల ఆవేదన

**● సిపిఎం పార్టీ నేత బొడ్డుపల్లి వెంకన్న**



**తొలిఅక్షరం/నెక్కొండ మే 13:** వరంగల్ జిల్లా: నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం పార్టి నాయకులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్డుపల్లి వెంకన్న మాట్లాడుతూ దొడ్డు ధాన్యం పండించిన రైతులకు కూడా ?500బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు తరుగు పేర, తాలు పేర కింటకు 8kgల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం భస్తకు 2kgలు మాత్రమే తరుగు తీయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండీ మిల్లుల వద్దకు రైతులు కిరాయి వాహనాల ద్వారా ధాన్యం చెరవేస్తున్నారని , ట్రాన్స్పోర్ట్ చార్జీలు చెల్లించడం లేదని, ట్రాన్స్పోర్ట్ చార్జీలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో కల్లాలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులకు సరిపడ తార్పలిన్ పర్దాలు అందించాలని కోరారు. రైతులు పండించిన మొత్తం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నెక్కొండ ఉంద్రాతి రాజు,బొడ్డు రవి,లింగాల మల్లయ్య,గజ్జల గోపాల్, పటేల్ లచ్చమ్మ,ఉంద్రాతి వెంకన్న,కన్నె వీరన్న,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**● దోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 13:** యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.మంగళవారం బయ్యారం మండలం, లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మరియు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని మన జిల్లాను డ్రగ్స్ మరియు గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేటమెడికల్ కళాశాలను సందర్శించిన జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్



**తొలి అక్షరం/నర్సంపేట మే 13:** నర్సంపేట పట్టణంలోని స్థానిక మెడికల్ కళాశాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా..బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.జాటోత్ హుస్సేన్ నాయక్ నీ శాలువాలతో సన్మానించడం జరిగింది.అనంతరం జాటోత్ హుస్సేన్ నాయక్ నర్సంపేటలోని మెడికల్ కళాశాలలోని మౌలిక సదుపాయాలను కళాశాల యజమాన్యం విద్యార్థులను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం మెడికల్ కళాశాలలోని అవుట్సోర్సింగ్ పోస్టుల్లో జరిగినా అవకతవకలను వెంటనే సూపర్డెంట్ ఒక నివేదికను సమర్పించాలని డిమాండ్ చేశారు జరిగింది.మెడికల్ కళాశాలలో అశుభ్రతతో నిండి ఉండగా దానిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్టీ కమిషన్ మెంబర్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు,కంటెస్టెంట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు,సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్( చిన్న ), ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, అన్ని మండల అధ్యక్షులు,జిల్లా నాయకులు,బిజెపి కార్యకర్తలు, అన్ని మోర్చా అధ్యక్షుడు,తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు...

**● గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు నూతన కమిటీలు: కాంగ్రెస్ పార్టీరాష్ట్ర అబ్జర్వర్ రవళి రెడ్డి**



**తొలి అక్షరం/కేసముద్రం 13:**కేసముద్రం మండల కేంద్రంలో లక్ష్మీ సాయి గార్డెన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు గారి ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం సన్నహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌ!! శ్రీ జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి గారు,మాజీ ఎమ్మెల్సీ అబ్జర్వర్ పోట్ల నాగేశ్వర్ రావు గారు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అబ్జర్వర్ శ్రీమతి కూచన రవళి రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా పోట్ల నాగేశ్వర్ రావు గారు,రవళి రెడ్డి గారు మాట్లాడుతూ:- పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గారుపిసిసి మెంబర్ దస్రు నాయక్, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,పోలేపాక నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఆయూబ్ ఖాన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోలేపెల్లి మహేందర్,కార్యకర్తలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/కొందుర్గ్ , మే 13:** రంగారెడ్డి జిల్లా,కొందుర్గ్ మండలంలోని విశ్వనాథ్ పూర్, వెంకిర్యాల గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సు కి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. జిల్లాలోనే పైలట్ ప్రాజెక్టుగా కొందుర్గ్ మండలం ను ఎంపిక చేశారు. కావున భూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవడానికి రైతులు, భూ యజమానులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. భూ భారతి చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. అన్ని రకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, తహసీల్దార్ రమేష్ కుమార్, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, లింగం గౌడ్, మాసయ్య, రామకృష్ణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, కృషయ్య తదితరులు పాల్గొన్నారు.



# లారీ బోల్తా డ్రైవర్‌కు గాయాలు



**తొలి అక్షరం/పులివెందుల అర్బన్ మే 13:-** పులివెందుల పట్టణంలోని రాణితోపు రింగురోడ్డు వద్ద మంగళవారం ఉదయం అతివేగంగా వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఐసిఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ కి సున్నపురాయిని తీసుకెళు_న్న 18 టైర్ల లారీ పులివెందుల మీదుగా వెళుతుండగా అదుపు తప్పి రాణి తోపు రింగురోడ్ సర్కిల్లో బోల్తా పడింది ఈ సంఘటనలో డైవర్‌కు గాయాలు కాగా చికిత్స కొరకు పులివెందుల హాస్పిటల్‌కు తరలించడం జరిగింది. ఈ సంఘ టనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు

# యాడికి మండలంలో పర్యటించిన జెసి ప్రభాకర్ రెడ్డి



**తొలి అక్షరం/యాడికి, మే 13:-** యాడికి మండలం రాయలచెరువు నుండి చందన వరకు నూతనంగా నిర్మించిన తారు రోడ్డును తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన చందన, రాయల చెరువు రోడ్డును టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ట్రాన్స్ఫార్మర్ల సమస్య ఉందని తెలియజేయగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరింపజేశారు. అనంతరం లక్షుమ్ పల్లి లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం లో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, చందన సర్పంచ్ రామాంజనేయులు, గంగిరెడ్డి రవికుమార్ రెడ్డి, చలమారెడ్డి, నాగ ముని రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, పరిమి చరణ్,మెకానిక్ బాబు, పరిమి శ్రీహరి, నరసింహ చౌదరి, నీలకంఠ రెడ్డి, నాయకులు నాయకులు పాల్గొన్నారు

# రైతులకు పశువుల దాన పంపిణీ




**తొలి అక్షరం/యాడికి మే 13:-** యాడికి మండలంలో రైతు సేవ కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, వ్యవసాయ అధికారులు, రైతులకు పశువుల దాన పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ఏడి కబీర్ భాష మాట్లాడుతూ 50% శాతం రాయితీపై రైతులకు పశువుల దాన అందజేస్తున్నామని తెలిపారు. యాడికి మార్కెట్ వీధిలో గల రైతు సేవ కేంద్రంలో పశువుల దాన అందుబాటులో ఉన్నదని దరఖాస్తు చేసుకున్న రైతులందరూ తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఐ టీడీపీ అధ్యక్షులు నరసింహ చౌదరి, వెటర్నరీ డాక్టర్ విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, నీలకంఠారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# ఇక యధావిధిగా తిరుమలలో శ్రీవారి ప్రత్యేక దర్శనాలు: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**తొలి అక్షరం/తిరుపతి మే 13:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనాలను గతంలో ఏ విధంగా అయితే విఐపి సిఫార్సు లేఖలను స్వీకరిస్తున్నారో అదే తరహాలో ఇకపై కూడా టీటీడీ వారు ప్రత్యేక లేఖలను స్వీకరించుటకు నిర్ణయం తీసుకున్నారు.. తదనగుణంగా వీఐపీ లేఖలను యధావిధిగా అనుమ తించటా నికి అవసరమై_న చర్యలను చేపడుతున్నాం దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం మే 15వ తేదీ నుండి ఏపీ మరియు తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలపై ఇకపై బ్రేక్ దర్శనాలను యధావిధిగా కేటాయిస్తూ పునః ప్రారంభిస్తున్నాం. ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు







**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 13:** ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేక పోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించింది, పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారి, సూపరింటెంట్ ఇంజనీర్ నరేష్, మూల మధుకర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

# మార్కెట్లో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలు సాగు చేయాలి

- బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు - ప్రత్యామ్నాయ పంటల సాగు
- గడప గడపకు ఆయిల్ పామ్ సాగు
- పెరిగిన పామాయిల్ గెలల ధరలు ఒక టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,000/-
- ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం
- నెలనెలా స్థిరమైన ఆదాయం - ఆయిల్ పామ్ తోనే సాధ్యం ఆయిల్ పామ్ కర పత్రాన్ని విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో
- ఆయిల్ పామ్ విస్తరణ పెంచాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 13:** మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికార్లతో కలిసి ఆయిల్ పామ్ సాగు విస్తరణ పెంచాలని సాగుకు సంబంధించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని తెలిపినారు. జిల్లా లో 8,000 ఎకరాలలో సాగు జరుగుతుందని, ఆయిల్ పామ్ గెలల దిగుబడులు రైతులు పొందుతూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డా. మాలతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్, పి. మురళి, శ్రీనివాస్, జిల్లా తెలంగాణ విత్తన అభివృద్ధి ఉద్యాన అధికారి ఎ. జె. శాంతి ప్రియదర్శిని, వ్యవసాయ అధికారి జావేద్ తదితరులు పాల్గొన్నారు, ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగా యల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.

---



# హక్కులను సాధించుకునే దిశగా బీసీలందరూ ఏకతాటిపై నడవాలి

- బీసీలు విద్యా, వైద్య, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా ఎదగాలి
- జాతీయ బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ
- అయ్యవారిపల్లి గ్రామంలో జాతీయ బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక

**తొలి అక్షరం/ఫరూక్ నగర్, మే 13:** రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండల పరిధిలోని అయ్యవారి పల్లి గ్రామంలో బీసి సేన మండల మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో గ్రామకమిటి ఎన్నికకు ముఖ్య అతిథులుగా జాతీయ బిసి సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, మరియు ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, నందిగామ మండల ఉపాధ్యక్షులు మలగాసి నర్సీములు జిల్లేడ్ చౌదరిగూడ మండల మహిళ అధ్యక్షురాలు ప్యాట జయశ్రీకాంత్ మరియు పట్టణ ప్రచార కార్యదర్శి ఏలూరు వసంత మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. కమిటినీ ఉద్దేశించి పలువురు మాట్లాడుతు బీసీ లు విద్యా, వైద్య, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా ఎదగాలి అని మరియు బీసీ ల హక్కులను సాధించుకునే దిశగా బీసీలందరూ ఏకతాటిపై నడవాలని కోరారు. మరియు జాతీయ బీసీ సేన ప్రతి సమస్యలో బీసీ ల వెనక వుండి ముందుకు నడపబడుతుందని హామి ఇవ్వడం జరిగింది. ప్రజలు అదిక సంఖ్యలో పాల్గోని సమావేశాన్ని విజయవంతం చేసారు. అందుకు బీసీ సేన తరపున గ్రామప్రజలకు ధన్యవాదాలు తెలపడం జరిగింది.



---

# సీతారామ ప్రాజెక్ట్ నీళ్ల మళ్లింపుతో ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు తీరని ద్రోహం

- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతి పత్రం
- గోదావరి జల సాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 13:** ఏజెన్సీ గిరిజన ప్రాంతాల త్రాగు సాగునీటి అవసరాల కోసం ఏర్పాటుచేసిన సీతారామ ప్రాజెక్ట్ కొందరి రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం దారి మళ్ళించడంతో ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు తీరని ద్రోహం జరుగుతుందని గోదావరి జలసాధన సమితి చైర్మన్ విశ్వ జంపాల ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గంధం పల్లిలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాలైన ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు గోదావరి జలాలను సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు, సాగు నీళ్ళు ఇవ్వాలని, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణకు ఆదేశించాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు విశ్వ తెలిపారు. ఫిబ్రవరి 16, 2016లో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు టేకులపల్లి మండలం రోళ్ళ పాడు వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.7,926 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపాన చేశారని వారు అన్నారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజక వర్గాలలోని 24 మండలాల ప్రజలకు త్రాగు, సాగు నీళ్ళు అందించడం ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం కాగా 2018 సం.లో ఈ ప్రాజెక్ట్ ను రీడిజైన్ చేస్తూ గత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయాన్ని 13,243 కోట్ల రూపాయలకు, ప్రస్తుతం ప్రభుత్వం రూ. 19,800 కోట్ల రూపాయలకు పెంచుతూ నాగార్జున సాగర్ ఆయకట్టుగా వున్న పాలేరు, ఖమ్మం, వైరా, వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు ఈ ప్రాజెక్ట్ నీళ్ళను మళ్లిస్తూ, రోళ్ళ పాడును రద్దు చేసి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు నీళ్ళు రాకుండా కుట్ర చేశారని విశ్వ విశ్వ తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఈ తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తూందని ఆయన విమర్శించారు. ఈ నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా డి పి ఆర్ ను, 2018 ప్రతిపాదిత నమూనా (డి పి ఆర్) ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్తిరికరించడం, రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్య ఆయన అన్నారు. 2016లో ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం పొంతన లేదనీ, రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలకు తీరని అన్యాయం చేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయమని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో మంత్రిగా వుండి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామా ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి, అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలి విశ్వ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గ తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు గోదావరి నీళ్లను సాగు త్రాగు నీరుగా అందించాలని ప్రభుత్వాన్ని విశ్వ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి జల సాధన సమితి కన్వీనర్ పానుగంటి రాధాకృష్ణ, గోదావరి జల సాధన సమితి నాయకులు మాలోత్ సక్రు, కత్తి సత్యం, గిన్నారపు మురళి తారకరామారావు, కందునూరి ఈశ్వర్ లింగం, ధనియాకుల రామారావు, ఎస్కే యాకూబ్ పాషా, సయ్యద్ షర్ఫుద్దిన్, ఏసుమల్ల రాజశేఖర్, నక్క శివకృష్ణ, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, కొనకంచి రామకృష్ణ, గూగుల్ శ్రీను, ఈ, వస్యలు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 13: మునిగలవీడు గ్రామ మాజీ సర్పంచ్,జిల్లా నాయకులు నల్లాని నవీన్ రావు అధ్యక్షతన అమలు కానీ ప్రభుత్వ పథకాలు,ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలు పై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మునిగలవీడు గ్రామం నుండి దాదాపు 150 మోటార్ సైకిళ్లతో ర్యాలీగా మండల కేంద్రానికి చేరుకోనీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెమరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆపరేషన్ సింధూర్ లో అమరులైన వీర జవాన్ మురళి నాయక్ ఇతర జవాన్ల ఆత్మ శాంతికై రెండు నిమిషాలు మౌనం వహించడం జరిగింది. అనంతరం నవీన్ రావు నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి పత్రికా విలేకరులు, మీడియాతో మాట్లాడుతూ అలవి కాని అమలు కాని పథకాల పేరుతో ప్రజలను మోసగించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 18 నెలలుగా పాలన సాగిస్తూ తులం బంగారం బతకానికి తూట్లు పొడిచిందని, 4000 పింఛన్ పథకానికి నామరూపాలే లేవని, రైతుబంధు, రైతు రుణమాఫీ సగం సగమే అని, ధాన్యం కొనుగోలు ధ్యాసే లేదు, బోనస్ అడ్రస్ లేదు, కళ్యాణ్ లక్ష్మి కనబడటం లేదు, అని ఇలా అన్ని పథకాలకు అమలుచేయట్లో పూర్తిస్థాయిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రాజీనామా చేసి దిగిపోవాలని ఆయన డిమాండ్ చేశారు,ఇంతటి అసమర్థత, అసాంఘిక పాలనను తెలంగాణ ప్రజలు ఇంతకు ముందు చూడలేదని పేదలకు బడుగు





బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు, ఫలాలు అందాలని కలలు కన్నా అంబేద్కర్ కళలు కలగానే మిగిలాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపీడీవో ఆఫీస్ కు బి ఆర్ ఎస్ కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసుకుంటూ వెళ్లి స్థానిక ఎంపీడీవో కి వినతి పత్రాన్ని అందించి మునిగలవీడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అక్రమాలు అవకతవకలు జరిగాయని నిజమైన అర్హులకు లబ్ధిదారులకు కాకుండా ఐదు ఎకరాల పైచిలుకు భూములు ఉన్న వ్యక్తులకు ట్రాక్టర్లు ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వాళ్లకే ఇందిరమ్మ ఇండ్ల పేర్లు రాయడం వారి నుంచి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు కమిషన్లు తీసుకోవడం జరుగుతోందని ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు ఇష్టం వచ్చిన వారికి పేర్లు రాస్తూన్నారు కాబట్టి ఇది ఇందిరమ్మ ఇండ్ల పథకం అని కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల ఇండ్ల పథకం అని పేరు మార్చాలి అని. ఇది ఇందిరమ్మ ఇండ్ల పథకం కాదు పేదవారి కడగండ్ల పథకం అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామంలో రి సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలి అని లేనిపక్షంలో ఈ నిరసన కార్యక్రమాలు ఇంకా ఉధృతి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య సూర్య ప్రకాష్, యూత్ లీడర్ నల్లాని ప్రవీణ్ రావు, సహకార సంఘం బ్యాంక్ మెంబర్ ఉగ్గ దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ ఇసం పెల్లి మంగయ్య, మాజీ వార్డు సభ్యులు బైస రమేష్, వర్కాపురం రమేష్, మురగుండ్ల ఎల్లయ్య, బొల్లికొండ యాకయ్య, యగ్యం యాకయ్య, కొమ్మనబోయిన మల్లయ్య, కొమ్మనబోయిన రాజాలు,కొమ్మనబోయిన యాకమల్లు, జంపాల లింగరాజు, మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిబిఎస్ఈలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు





తొలి అక్షరం/హైదరాబాద్, మే 13 : సిబిఎస్ఈ ఫలితాల్లో హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారాని స్కూల్ వైస్ చైర్‌పర్సన్ ప్రార్థన మణికొండ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులలను స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తో కలసి ఆమె అభినందించారు. మంగళవారం విడుదలైన ఫలితల్లో పోలెపెద్ది లాస్య శ్రీకరి(97.17), అర్షీల్ రాహుల్ షా(96.17), బందరు వి.ఎ.అగస్త్య(95.33), శ్రేయాంష్ మెహతా(95.17), జాన్వి భగవాని(94.33), ఆర్కిట్ చవన్(93.33), బౌమిక్ ఎస్విఎన్ఎల్.నాయుడు(92.00), సంజన చౌహాన్(92.17), కునాల్ సింగ్(92.33), పప్పుల సాయి విదాత్(92.33), నేహాల్ చేతల(92.33), తిమ్మసారథి భువన కుమార్(92.00), పృథ్వీ అగర్వాల్(91.50), పునీత్ శర్మ(90.83) శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు.

## డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి పర్యవేక్షణ



తొలి అక్షరం/కాళేశ్వరం: మే 13 : డాక్టర్ రవీంద్ర నాయక్ మంగళవారం నాడు కాళేశ్వరం నందు 15వ తేదీ ప్రారంభం అవుతున్నటువంటి సరస్వతి పుష్కరాలను,సంబంధించినటువంటి వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఆరోగ్య శిబిరాలు ఉద్యోగస్తుల హాజరు, డ్యూటీ రోస్టర్, మందుల ఏర్పాటు మొదల గునవి పరిశీలించారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్లు కోర్ కమిటీ మెంబర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కరాల సమయంలో విధిగా స్టాఫ్ అందరు ప్రజలకు అందుబాటులో ఉండి సరియైన వైద్యం అందించాలని సూచించారు వీరితోపాటు డిఎం హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, సందీప్, ఎం ఓ లు మొదలగు వారు.పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



తొలి అక్షరం/రాయికల్ మే 13: రాయికల్ మండలంలోని మూటపల్లి గ్రామ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు ఆలయ ఆవరణలో హెూమం పూజా,మహా పూర్ణహుతి,పుష్ప యాగం, కార్యక్రమాలను అర్చకులు పూర్ణ చంద్రచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామివారి ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించి స్వామివారికి చక్రస్నానాన్ని జరిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్,రమణ,ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు,తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, విష్ణు,రమేష్,మధు, శేషు,రాజారెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## కొటపల్లిలో రైతులతో అటవీశాఖ అధికారుల సమావేశం..

తొలి అక్షరం/కొటపల్లి మే 13:మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం లోని బొప్పారం, ఎదగట్టా, పారపెల్లి గ్రామాలలోని రైతులకు అటవీ పోడు భూములలో హక్కు పత్రాలు కలిగిన వారు మాత్రమే సాగు చేసుకోవాలని అనర్హులు సాగు చేయకూ డదని అటవీ అధికారులు సమావేశం నిర్వహించి న్నారు. చట్టావ్యతిరేక పనులు చేయకూడదని అటవీ వన్య ప్రాణుల గూర్చి అవగాహనా కల్పించారు.ఈ సమావేశంలో అటవీ క్షేత్రధికారి సదానందం కోటపల్లి రేంజి సిబ్బంది పాల్గొన్నారు.



## మన ఆచారాలు... తరతరాల వారసత్వం

- ఆకాంక్ష బుధపూర్ణిమ సేవలు
- పురోహితులకు గొడుగులు,నూతన వస్త్రాలు,మంచినీటి సీసాలు అందజేత





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), మే13:మన ఆచారాలు ముందు తరాలవారికి వారసత్వం అని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి అన్నారు.బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని సోమవారం సాయంత్రం శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి విద్యానగర్ లో పురోహితులకు నూతన వస్త్రాలు,చెప్పులు, గొడుగులు,మంచి నీళ్ల సీసాలు అంద చేశారు.ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో పేదలకు,అర్చకులకు వీటిని అందచేస్తామని తెలిపారు.అందుకు విశేషమైన రోజులలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో వేణు గీతిక,రమణ,ముక్కమాల భవాని ప్రసాద్,హైమవతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డెయిరీని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



తొలి అక్షరం/పరకాల: మే 13: నియోజకవర్గంలోని దామెరలో మహిళా రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళ వారం ముల్కనూరు మహిళా సొసైటీలో నిర్వహిం చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ కలెక్టర్లు పి.ప్రావీణ్య, డా.సత్య శారద, గ్రామీణ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు. ముల్కనూరు డెయిరీ ద్వారా మహిళా రైతులకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఐదు మండలాల్లో 53 కోఆపరేటివ్ సంఘాలు రిజిస్ట్రేషన్ పూర్తయ్యాయి.త్వరలో దామెరలో డెయిరీ ప్రారంభించబడుతుంది. స్వచ్ఛమైన పాలు అందించడంతోపాటు, మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం," అన్నారు రేవూరి.ఈ కార్యక్రమంలో అధికారులు మేన శ్రీను, కౌసల్యదేవి, పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

## బీదర్ టు ..మానుకోట.. వయా, ఎన్‌కేఆర్..

- నల్లబెల్లం,అక్రమ రవాణా..
- 10బస్తాల,నల్లబెల్లం,10 బస్తాల పటిక పట్టివేత..
- మారక ద్రవ్యాలు అమ్మిన కొన్న,రవాణా చేసిన పిడియాక్ట్
- ఎస్సై చిర్ర రమేష్ బాబు..



తొలి అక్షరం/నెల్లికుదురు/మే 13: గుడుంబాకు తయారు చేసే నిషేధితనిషిత నిషేధిత నల్ల బెల్లం పట్టిక ను బీదర్ టు వయా నెల్లికుదురు మీదుగా ట్రాలీ ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా పట్టివేసిన సంఘటన మంగళవారం నెల్లికుదురు మండలంలో వేసిన సంఘటన జరిగినది రమేష్ బాబు కథనం ప్రకారం కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుండి మహబూబాబాద్ జిల్లా వయా నెల్లికుదురు మీదుగా చుట్టుపక్కల గ్రామాలకు అక్రమంగా గుడుంబా తయారీకి వినియోగించే నిషేధిత నల్ల బెల్లం పది బస్తాల పట్టికను పట్టుకోవడం మధ్యాహ్నం మండల పరిధిలోని పోలీస్ వాహనాల తనిఖీలు వేయడం జరిగినది వాహనంలో ఆర్మీమానుకోటకు 10 బస్తాల నల్ల బె 10 బస్తాల పటిక మొత్తం 20 బస్తాలు ఒక బజాజ్ ఆటొ ట్రాలి మ్యాక్స్ వాహనము స్వాదినము ప్రపార్ట్ విలువ 1,00,000/- మరియు 3 వ్యక్తుల పై కేసు నమోదు తేది 13.05.25 రోజున మద్యన్నాము పెట్రోలింగ్ చేయు చేయుచుండగా బీధర్ నుండి మహబూబాబాద్ చుట్టు చుట్టూ ప్రక్కల గ్రామాలలో నాటు సారా తయారి చేయు వారికి నల్ల బెల్లము పటికను అమ్ముటకు తీసుకపోతున్నక్రమంలో నమ్మదగిన సమాచారము మేరకు బజాజ్ ఆటొ ట్రాలి మ్యాక్స్ వాహనమును కాచికల్ %శ% రోడ్ వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు.అందులో 10 బస్తాల నల్ల బెల్లము 10 బస్తాల పటికను స్వాధీనం చేసుకోగా మొత్తము 10 క్వింటాల్ నల్ల బెల్లము పటిక విలువ 1,00,000/- గా ఉంటుందన్నారు. నెల్లికుదురు మండలం భూక్య దాన్యతండాకు చెందిన భూక్యా వినోద్ . మహబూబాబాద్ జిల్లా విరారం తండాకు చెందిన బానోత్ రవి, గుగ్లోత్ అశోక్, చోక్ల తండా మల్యాల కు చెందిన వారిని పై కేసు నమోదు చేయడం జరిగింది. నిషేధిత మారకద్రవ్యాలను గుడుంబా తయారీకి వినియోగించే నల్ల బెల్లం పట్టిక గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని ఎస్ఐ రమేష్ బాబు హెచ్చరించారు .

## జర్నలిజం ఒక బాధ్యతాయుతమైన వృత్తి



- నూతన టివైజెఎఫ్ జహీరాబాద్ అధ్యక్షుడిగా చెలిమేడ అనిల్ కుమార్
- రాష్ట్ర టివైజెఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ తనుగులు జితేందర్ రావు


తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే13: జర్నలిజం ఒక బాధ్యతాయుతమైన వృత్తి అని రాష్ట్ర టివైజెఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ తనుగులు జితేందర్ రావు అన్నారు.హైదరాబాద్ లోని రాష్ట్ర టివైజెఎఫ్ స్థానిక కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో డాక్టర్ జితేందర్ రావు అధ్యక్షతన జహిరాబాద్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన (టివైజెఎఫ్) అధ్యక్షుడిగా కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన చెలిమేడ అనిల్ కుమార్,టివైజెఎఫ్ ఉపాధ్య క్షుడిగా ఝరాసంగం మండలం కమల్ పల్లి గ్రామానికి చెందిన నాగేష్ లను రాష్ట్ర టివైజెఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు నియమిస్తున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా టివైజెఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు మాటాడుతూ...త్వరలోనే జహీరాబాద్ టివైజెఎఫ్ మిగతా శాఖలను అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు కలిసి నియమించుకోవాలని సూచించారు. జర్నలిస్ట్లు నిజాలు వెలికితీయడం, ప్రజలకు తెలియజేయడం, సమాజంలో జరిగే మంచి చెడులను నిష్పక్షపాతంగా చూపించడం జర్నలిస్టుల ముఖ్య కర్తవ్యం అని తెలిపారు.అందుకే వారిపై ఎంతో బాధ్యత ఉంటుందనీ అన్నారు.అనంతరం చెలిమేడ అనిల్ కుమార్ మాట్లాడుతూ...తనపై నమ్మకం తో జహీరాబాద్ నియోజకవర్గ టివైజెఎఫ్ అధ్యక్షుడిగా తనకు ఇంత పెద్ద బాధ్యత చెప్పినందుకు రాష్ట్ర టివైజెఎఫ్ అధ్యక్షులకు డాక్టర్ తనుగుల జితేందర్ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిస్లరీ వాటర్‌తో స్నానం చేసిన నటి శ్రీవిద్య



ఎవరి సమయంలో వారు బెట్టుగా ఉంటారు. నిర్మాతలను ఓ ఆటాడుకుంటారు. అలాంటి ఘటనే శ్రీవిద్య విషయంలోనూ జరిగిందట.కొంత మంది హీరోయిన్‌లు చాలా డిమాండింగ్‌గా ఉంటారు. నిర్మాతలను నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటారు. ఇందులో భాగంగా తాజాగా ఓ హీరోయిన్ సంబంధించిన వార్త ఒకటి వైరల్ అవుతుంది. ఆమె స్నానానికి కూడా బిస్లరీ వాటర్ కావాలని డిమాండ్ చేసిందట. నటి శ్రీవిద్య.. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన ఆమె తన యాక్టింగ్ తో సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 800కి పైగా సినిమాల్లో నటించిన ఆమె, నటనతో పాటు- పాటలు పాడడంలోనూ, డబ్బింగ్‌లోనూ తన ప్రతిభను చాటారు. చైల్డ్ ఆర్టిస్ట్ నుంచి హీరోయిన్‌గా.. అటు-పై సపోర్టింగ్ రోల్స్ చేస్తూ అమ్మ, అక్క, చెల్లి, అత్త వంటి క్యారెక్టర్లతో అలరించారు. ఆమె పండించే భావోద్వేగాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయేవారు. అయితే ఓ తెలుగు సినిమా షూటింగ్ సమయంలో రాజమహేంద్రవరం వద్ద గోదావరి నీటితో స్నానం చేయాలంటే గ్లామర్ దెబ్బతింటు-ందని, తనకు కచ్చితంగా బిస్లరీ నీరు తెప్పించాలని పంతం పట్టిందట. అప్పట్లో లీటర్ బాటిల్ రూ.6. దీంతో తప్పేది లేక రెండు బకెట్ల బిస్లరీ నీటిని తెప్పిస్తే అప్పుడు ఆమె స్నానం చేశారట.


# కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు: త్రిష



కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.

# నన్ను భరిస్తున్నందుకు థ్యాంక్స్

**● భార్యకు వెరైటీగా బ్రహ్మాజీ వెడ్డింగ్ యానివర్సరీ విషెస్**



నటుడు బ్రహ్మాజీ టైమింగ్ సెన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఆన్‌స్క్రీన్‌లోనే కాదు ఆఫ్‌స్క్రీన్‌లోను తెగ నవ్విస్తుంటాడు. ఈ మధ్య సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుతున్నాడు. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌కి సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు కూడా షేర్ చేస్తున్నాడు. అయితే బ్రహ్మాజీ సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా తన ఫ్యామిలీకి తప్పక కొంత సమయం కేటాయిస్తుంటాడు. తన భార్యతో ప్రపంచ దేశాలు తిరగడం తనకు ఇష్టమని బ్రహ్మాజీ చెబుతుంటాడు. తాను సంపాదించిన డబ్బు అంతా కూడబెట్టడం గానీ, ఇన్వెస్ట్ చేయడం వంటిది చేయను. వాటితో ప్రపంచదేశాలు చుట్టి వస్తానని ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. బ్రహ్మాజీది ప్రేమ పెళ్లి. వారిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ ప్రేమ కథ గురించి కూడా బ్రహ్మాజీ ఇది వరకు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. అయితే తన భార్యతో కలిసి అన్ని దేశాలు తిరిగి రావడమే తనకు ఇష్టమని బ్రహ్మాజీ అంటుంటాడు. బ్రహ్మాజీ వెడ్డింగ్ డే కావడంతో తన భార్యకు వెడ్డింగ్ యానివర్సరీ అంటూ స్పెషల్‌గా విషెస్ అందించాడు. పెరుగన్నంలోకి ఆవకాయ్ లా.. పాలకు డెవిడోఫ్ కాఫీలా.. వోడ్కాకి జింజిర్ ఆలేలా.. నా జీవితానికి నవ్వుల్లా.. నన్ను భరిస్తున్నందుకు థాంక్స్.. హ్యాపీ యానివర్సరీ సస్వతి అంటూ బ్రహ్మాజీ పోస్ట్ పెట్టాడు. ఇది నెట్టింట వైరల్‌గా మారింది. బ్రహ్మాజీ సరదా మనిషే కాదు సీరియస్ కూడా. కొన్ని సార్లు ఆయన చేస ట్వీట్స్ వివాదాలకి కూడా దారి తీస్తుంటాయి. రీసెంట్‌గా బౌన్సర్ల వ్యవస్థ మీద స్పందించిన బ్రహ్మాజీ తనదైన శైలిలో చురకలు అంటించాడు. అయితే గతంలో మాదిరిగా బ్రహ్మాజీ పెద్దగా సినిమాలు చేయడం లేదు. పుష్ప2 లో తనదైన నటనతో అలరించాడు. ఇక బ్రహ్మాజీ తనయుడు సంజయ్ కూడా ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇవ్వగా, ఆయన చిన్నా చితకా ప్రాజెక్టులతో ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉన్నాడు.




# నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కూలీ

**- ముందు అనుకున్న స్టోరీ వేరన్న లోకేశ్ కనగరాజు**

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' . నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ క్రమంలో దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. రజనీకాంత్‌కు తొలుత వేరే కథ చెప్పానని, అది ఆయనకు నచ్చినా అనుకోని కారణాలతో ఈ కథను పక్కన పెట్టినట్లు- తెలిపారు.రజనీకాంత్ సర్‌తో సినిమా చేయాలనుకున్నప్పుడు ఆయన్ను కలిసి ఒక కథ చెప్పాను. అయితే, అది కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాం. ఆ కథ, దాని నేపథ్యం రజనీ సర్‌కు బాగా నచ్చాయి. రెండు నెలల తర్వాత మళ్లీ ఆయన్ను కలిసినప్పుడు 'ఈ కథ వద్దు. మరొక స్టోరీ చేద్దాం' అని అన్నాను. అదే 'కూలీ'. రజనీ సర్‌కు ఆ స్టోరీ నచ్చినా నేను చేయకపోవడానికి ఒక కారణం ఉంది. నేను అనుకున్న పాయింట్ ఒక చోట పూర్తిగా డౌన్ అయిపోయినట్లు- అనిపించింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌పై ఆసక్తి సన్నగిల్లిపోయింది. భవిష్యత్‌లో ఎప్పుడైనా కొత్త ఆలోచన వస్తే, ఆ కథను అందుకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తా. అంతేకానీ, అదే కథను పట్టుకుని రజనీ సర్ విలువైన సమయాన్ని వృథా చేయటం నాకు ఇష్టం లేదని లోకేశ్ కనగరాజ్ చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' విషయానికొస్తే భారీ బడ్జెట్, భారీ తారాగణంతో లోకేశ్ దీన్ని తీర్చిదిద్దారు. ఐటమ్ సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. ఆమిర్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరవనున్నారు. ఆగస్టు 14న తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'కూలీ'ని విడుదల చేయనున్నారు. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ మూవీ తీసుకొస్తున్నారు. రజనీకాంత్ ఇందులో కూలీ నెంబర్ 1421 గా దేవా పాత్రలో సందడి చేయనున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.

# జయం రవి,కెనిషాల మధ్య పెరిగిన బంధం

**● భార్య ఆర్తి కామెంట్స్‌కు కెనీషా ఘాటు జవాబు**

హీరో జయం రవి ఇంటి గురించి రోజుకో వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ముందు నుంచి సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ కి జయం రవి కి మధ్య రిలేషన్ ఉన్నట్లు రూమర్స్ నడుస్తున్నాయి. రీసెంట్‌గా ఓ పెళ్లికి వీరిద్దరు జంటగా హాజరవడంతో మరోసారి కోలీవుడ్ లో పుకార్లు మరింత పుంజుకున్నాయి. ఈ ఫోటో క్షణాల్లోనే సోషల్ మీడియా మొత్తం వైరల్ అవ్వడంతో ఇది చూసిన జయం రవి భార్య ఆర్తి సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసింది. 'మాకు చట్టరిత్య ఇంకా విడాకులు అవ్వలేదు, విడాకులు వచ్చేవరకు నేను ఆర్తి రవినే,18 సంవత్సరాలు నాతో కలిసి ఉన్న వ్యక్తి నన్ను ఇంట్లో నుండి గెంటేసి, పిల్లలను కూడా పట్టించుకోకుండా, వారి అవసరాలకు కావలసిన డబ్బు కూడా ఇవ్వడం లేదు' అంటూ షాకింగ్ పోస్ట్ చేసింది. అయితే ఈ మాటలపై తాజాగా సింగర్ కెనీషా రివర్స్ పంచ్ ఇచ్చింది.. ఎవరికీ లొంగని ఒక మగాడు.. ఏ మహిళతో అయితే ఆనందం ఉంటుందో ఆ మహిళ దగ్గరే ఉంటాడు. ఆ మహిళకే మనసు ఇస్తాడు. మౌనంగా ఉంటున్నాను కదా అని నన్ను లైట్ తీసుకోకు.. నా మౌనమే నా బలం' అంటూ ఆర్తికి పరోక్షంగా కొటేషన్‌తో కౌంటర్ ఇచ్చింది. దీంతో సింగర్ కెనీషా పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అంటే దీని అర్థం ఆర్తి దగ్గర ప్రశాంతత లేకపోవడం వల్లే కెనిషాకి జయం రవి దగ్గరై ఆమెకు మనసిచ్చాడని పూర్తిగా అర్థమవుతుంది అంటూ నెటిజన్ల కామెంట్లు పెడుతున్నారు.



# అమెజాన్ ప్రైమ్‌లోనూ యాడ్స్

ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లకు షాక్ ఇవ్వబోతోంది. ప్రైమ్ వీడియోలో ఇకపై యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. వచ్చే నెల నుంచి సినిమాలు, షోల మధ్యలో ప్రకటనలు కనిపించనున్నాయి. ప్రకటనల్లేని వీడియో స్ట్రీమింగ్ సేవలు పొందాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు యూజర్లకు ఇ-మెయిల్స్ పంపిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మధ్యలో ప్రస్తుతం ఎలాంటి యాడ్స్ కనిపించడం లేదు. జూన్ 17 నుంచి మాత్రం పరిమితి సంఖ్యలో యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. మెరుగైన కంటెంట్‌ను అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అమెజాన్ యూజర్లకు పంపిన మెయిల్స్‌లో పేర్కొంది. సంప్రదాయ టీవీ ఛానెళ్లు, ఇతర మాధ్యమాల మాదిరిగా కాకుండా 'అర్థవంతమైన' యాడ్స్ మాత్రమే ప్రదర్శిస్తామని తెలిపింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్ షిప్ ధరలో ఎలాంటి మార్పులూ చేయడం లేదని పేర్కొంది.యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారి కోసం కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్నవారు నెలవారీ రూ.129, ఏడాదికి రూ.699 చొప్పున యాడ్-ఆన్ ప్లాన్స్ తీసుకుంటే ఎలాంటి ప్రకటనలూ కనిపించవని తెలిపింది. జూన్ 17 నుంచి ఈ ప్యాక్స్ అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది.

